డ్రైనేజీ సమస్యను పరిష్కరించాం

కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



సమతానగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

అల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ సమతానగర్‌లోని డ్రైనేజీ సమస్యను సీవరేజ్ బోర్డు, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిష్కరించినట్లు సోమవారం హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తెలిపారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించినట్లు చెప్పారు. బకెట్ క్లీనింగ్ ద్వారా మ్యాన్‌హోల్‌లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తీసివేయించి మురుగునీటి ప్రవాహం సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నామన్నారు. డ్రైనేజీ పొంగిన ప్రాంతంలో పాతలైన్ల స్థానంలో కొత్త లైన్లను వేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, డ్రైనేజీ సూపర్ వైజర్ ఓం ప్రకాష్, బాలు, వాసు, రామకోటేశ్వరరావు, శ్రీనివాస్, నిరంజన్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవో హరిచందర్‌కు సత్కారం



హరిచందర్‌ను సన్మానించిన ట్రెస్మా

మూసాపేట: కూకట్‌పల్లి మండల విద్యాధికారి(ఎంఈవో)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హరిచందర్‌ను తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం(టిస్మా), కూకట్‌పల్లి, బాలానగర్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు వి.రామకృష్ణారావు, పంచశీల శ్రీనివాస్, కూకట్‌పల్లి అధ్యక్షుడు కమలాకర్ రావు, రవిబాబు, సుబ్రహ్మణ్యం, బాలానగర్ అధ్యక్షుడు సుశీల్‌కుమార్, కాశిరెడ్డి, ఎం.తబస్సుమ్, జి.సత్యనారాయణ, సుకృత్ కుమార్, సయ్యద్ జమీన్, బిఎస్ఎన్ మూర్తి, ఇతర పాఠశాలల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు ముమ్మరం



పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సబిహా బేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ సున్నం చెరువు, కాముని చెరువు, మైసమ్మ చెరువుల్లోని గుర్రపుడెక్క, చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. గుర్రపుడెక్క తొలగింపు పనులను స్థానిక కార్పొరేటర్ సబిహా బేగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువుల పరిసరాల్లో గుర్రపుడెక్క కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయని, స్థానికులు విషజ్వరాల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు విన్నవించామన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పందించి గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రంజిత్, డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, జావిదుద్దీన్, జ్ఞానేశ్వర్, పర్వీన్ సుల్తానా, సత్యమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



వినతిపత్రం అందజేసిన సీపీఎం నాయకులు శంకర్, శ్రీను

కూకట్‌పల్లి: హైదర్‌నగర్ బస్తీలోని హిందూ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జోనల్ కమిషనర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్, బి.శ్రీను మాట్లాడుతూ శ్మశానవాటిక ప్రహరీ నిర్మించాలని, వీధి లైట్లు అమర్చాలని, రెండు బర్నింగ్ ప్లాట్‌ఫాంలు నిర్మించాలని, మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. బస్తీ నుంచి శ్మశానవాటిక వరకు సిమెంట్ రోడ్డు వేసి వీధిలైట్లు వేయాలని, ఆలీ తలాబ్ చెరువులోని గుర్రపుడెక్కను తొలగించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని విన్నవించామని తెలిపారు. బస్తీ దవాఖానాలో మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే నర్సును ఏర్పాటు చేయాలని, రక్త పరీక్షలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరినట్లు చెప్పారు. ఈ మేరకు జెడ్‌సీ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

కిటకిటలాడిన శివాలయాలు

- మొదలైన శ్రావణ మాసం సందడి



ఆర్‌ఆర్‌నగర్ శివాలయంలో పాలతో అభిషేకం చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: శ్రావణ మాసం మొదటిరోజు ఓల్డ్ బోయిన్‌పల్లిలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం నుంచి శ్రావణమాసం ప్రారంభంకావడంతో స్వామి వారి దర్శనం కోసం క్యూకట్టారు. ఇందులో భాగంగానే ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆర్‌ఆర్‌నగర్, అంజయ్యనగర్, హస్మత్‌పేట, యాదవబస్తీ తదితర ప్రాంతాల శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. శివుడి అభిషేకాలు, రుద్రభిషేకాలు, మహాన్యాసక రుద్రభిషేకాలతో ఆలయాలు మారుమోగాయి. ఆర్‌ఆర్‌నగర్‌లోని శివాలయంలో అభిషేకాలు నిర్వహించి ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నామని స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చందుయాదవ్, వెంకట్ యాదవ్, బుర్రి యాదగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ డివిజన్‌లోని 3వ ఫేజ్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



మొక్కలు నాటిన ఎమ్మెల్యే కృష్ణారావు, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, అధికారులు



కూకట్‌పల్లిలో మొక్కలు నాటిన కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



వసుంధర ఆసుపత్రి వద్ద వ్యర్థాలను తొలగించిన కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, నోడల్ అధికారి వాణిశ్రీ

మొక్కలు నాటి.. వ్యర్థాలు తొలగించి..

కూకట్‌పల్లి: స్వచ్ఛదనం.. పచ్చదనం.. కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు, పలు పార్టీల నేతలు వారి డివిజన్‌లలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ద్వారా కాలనీల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని, చెరువుల సంరక్షణ, నాలాల క్లీనింగ్, వన మహోత్సవం వంటి కార్యక్రమాలు చేపట్టి కాలనీలను సుందరవనాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటినిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మలేరియా, డెంగీ, చికున్ గున్యా, పైలేరియా, మెదడువాపు తదితర సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, సబిహా బేగం, ఆవుల రవీందర్‌రెడ్డి, నార్నె శ్రీనివాసరావు, జీహెచ్‌ఎంసీ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



పీజేఆర్‌నగర్‌లో మొక్కలు నాటిన ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కాలనీల్లో అంతర్గత రోడ్ల మరమ్మతులు



గచ్చిబౌలి డివిజన్ వినాయకనగర్‌లో గుంతలు పడ్డ బీటీ రోడ్డు



గుంతలు పూడుస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

రాయదుర్గం: కాలనీలు, బస్తీల్లో ఉన్న బీటీ రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చివేశారు జీహెచ్‌ఎంసీ అధికారులు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలలోని అంతర్గత రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడ్డాయి. దీంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల ఆదేశంపై జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ సూచనల మేరకు సర్కిల్ ఈఈ శ్రీనివాస్, డీఈ విశాలాక్షి, ఏఈ జగదీశ్వర్, ఏఈ సమంత పర్యవేక్షణలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని వినాయకనగర్‌లో రోడ్ల మరమ్మతు పనులను ప్రారంభించారు. దశలవారీగా అన్ని కాలనీలు, బస్తీలలో పనులు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు.

'స్థానిక' ఎన్నికల్లో సగరుల సత్తా చాటుతాం

నగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ నగర



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్

రాయదుర్గం: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల చైతన్యాన్ని చూపుతామని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర స్పష్టం చేశారు. సోమవారం గచ్చిబౌలిలోని సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధన బలం లేక చట్టసభల్లో అడుగుపెట్టడానికి అవకాశం లేని తమ జాతి భవిష్యత్‌లో రాజకీయాలను శాసించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేస్తామన్నారు. త్వరలోనే హైదరాబాద్‌లో వేలాదిమందితో సగర చైతన్య సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హరికిషన్, నాయకులు సత్యం, వడ్లకొండ కుమారస్వామి, ఆంజనేయులు, ఆస్కాని మారుతి, సురేష్, మహేందర్, సాయిగణేష్, స్రవంతి ,24 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, రాష్ట్ర యువజన సంఘం, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో రాజీవ్ గృహకల్ప వాసుల నిరసన



డిప్యూటీ కమిషనర్ నరసింహ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రాజీవ్‌గృహకల్ప వాసులు

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సూరారం రాజీవ్ గృహకల్ప సంక్షేమ సంఘం అధ్యక్షుడు శివ గౌడ్ ఆధ్వర్యంలో స్థానికులు నిరసన తెలిపారు. గృహకల్ప సముదాయంలో అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగించే వరకు కదిలేది లేదని భైఠాయించారు. అనంతరం ఉప కమిషనర్ నరసింహ హామీతో విరమించారు. అదే విధంగా సర్కిల్ కార్యాలయంలో పెన్షన్ సిబ్బందిని నియమించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ, భ్రమరాంబ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కొన్ని నెలలుగా పెన్షన్ సెక్షన్‌లో సిబ్బంది లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని వారిని నియమించాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 16 ఫిర్యాదులు రాగా వాటిలో ఎనిమిది టౌన్ ప్లానింగ్, మూడు ఇంజినీరింగ్, శానిటేషన్ రెండు విభాగాలకు సంబంధించిన మూడు ఫిర్యాదులు స్వీకరించారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ బదిలీ

మూసాపేట: కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూసాపేట సెక్టార్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ప్రేమ్‌సాగర్ జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న సతీష్ కుమార్ రెడ్డి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కాగా, సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారం



అల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్‌లో తలెత్తిన డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ,సీవరేజ్ బోర్డు అధికారులు, జీహెచ్‌యంసీ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం బకెట్ క్లీనింగ్ ద్వారా మ్యాన్‌హోల్‌లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తీసివేయించారు. కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, సూపర్‌వైజర్ ఓం ప్రకాష్, కాలనీవాసులు బాలు, వాసు, రామకోటేశ్వరరావు, శ్రీనివాస్, నాయకులు నిరంజన్‌గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



బాలానగర్: పేద ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్‌కు చెందిన 50 మంది కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి బండి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సిద్ధాంతాలు నమ్మి పార్టీలో చేరేవారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాల విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా పచ్చదనం కోసం కృషి చేయాలంటూ ప్రతి ఒక్కరికీ మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మధు, మల్లిఖార్జున యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





పెంకు తీయలేక.. తినలేక..

కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కోడిగుడ్లను పెంకు తీయకుండానే విద్యార్థులకు వడ్డిస్తున్నారు. దీంతో గుడ్డుపై పెంకు తీసుకోవటానికి చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిసార్లు కోడిగుడ్లను తినలేక పడేస్తున్నారు. దీంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యం నీరుగారుతోంది. పెంకు తీసిన కోడిగుడ్లనే వడ్డించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. -మూసాపేట

కొత్త ఔషధాలు అభివృద్ధిని నిర్ధారిస్తాయి

రాయదుర్గం: కొత్త ఔషధాలు అభివృద్ధిని నిర్ధారిస్తాయని నేషనల్ యానిమల్ రిసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయోమెడికల్ రీసెర్చ్(ఎన్ఏఆర్ఎఫ్‌బీఆర్)-ఐసీఎంఆర్ ప్రొఫెసర్ డాక్టర్ ముఖేష్‌కుమార్ పేర్కొన్నారు.గచ్చిబౌలిలోని హెచ్‌సీయూలో ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్స్ (ఎఫ్ఏబీఏ), హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, సైన్స్‌గురు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్ మూడవరోజు ఆన్‌లైన్‌లో ఆయన మాట్లాడుతూ బయో ఫార్మాస్యూటికల్ పరిశోధన పరిశ్రమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఏడీజీవైఎల్ లైఫ్ సైన్సెస్ ప్రతినిధి డాక్టర్ కెఎస్‌రావు మాట్లాడుతూ ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధికి ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాలన్నారు.గిలియడ్ సైన్సెస్ ప్రతినిధి డాక్టర్ వైష్ణవిగంటి మాట్లాడుతూ ఆంకాలజీ చికిత్సలో ఔషధం భవిష్యత్తును రూపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ ప్రతినిధులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ఓల్డ్ బోయిన్‌పల్లి: ప్రతిఒక్కరూపర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలసి ఎంఎంఆర్ గార్డెన్ రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో రాంబాబు, రాజ్‌కుమార్, మీనాక్షి, కరుణాకర్, రామకృష్ణ, మల్లేష్‌యాదవ్, బుర్రి యాదగిరి జీహెచ్‌ఎంసీ జవాన్ బుజ్జి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం

వెంగళరావునగర్: రాష్ట్రంలోని అన్ని ఆయుష్ మందిరాలలో జరియాట్రిక్ క్యాంపులను (వృద్ధాప్య వైద్య శిబిరం) నిర్వహిస్తున్నామని ఆయుష్ శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పరమేశ్వర్ నాయక్ తెలిపారు. సోమవారం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి సూచనల మేరకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా దాదాపు 250 మంది వృద్ధులకు వైద్య పరీక్షలను నిర్వహించి వారికి మందులు, పండ్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పరమేశ్వర్ నాయక్ మాట్లాడుతూ 50 ఏళ్ళు పైబడిన వారందరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అన్నిరకాల వ్యాధులకు ఇక్కడ వైద్యం చేయడమే కాకుండా ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యునానీ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వసంతరావు, సీసీఆర్‌యుఎం డైరెక్టర్ డాక్టర్ ఇస్తేకార్, ఎర్రగడ్డ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మమత కస్తూరి, ఆర్.ఓ.డాక్టర్ సాకేత్ రామ్, డాక్టర్ బిశ్వరాజన్‌దాస్, డాక్టర్ అష్ఫాక్ అహ్మద్, డాక్టర్ హిమబిందు, వైద్యకళాశాల ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో రోగులకు మందులు, పండ్లు పంపిణీ చేస్తున్న వైద్యులు..

డీసీపీకి వినతి

చందానగర్: శేరిలింగంపల్లి మండలంలోని ప్రైవేట్ పాఠశాలలకు వచ్చి కొంత మంది వ్యక్తులు యూనియన్ల పేరుతో బెదిరిస్తున్నారంటూ సోమవారం మాదాపూర్ డీసీపీ శ్రీకాంత్‌కు శేరిలింగంపల్లి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం వినతిపత్రం అందించారు. చర్యలు తీసుకోవాలని డీసీపీని కోరారు.వినతిపత్రం అందించిన వారిలో ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి భరత్‌గౌడ్, మండల అధ్యక్షులు ఎం.ఆచార్య, కార్యదర్శి శ్రీనివాసు శంకర్, ట్రెజరర్ అబ్దుల్ రెహమాన్ తదితరులు ఉన్నారు.



ఆలయాల్లో 'శ్రావణ' పూజలు

రాయదుర్గం: శ్రావణమాసం మొదటి సోమవారంను పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. రాయదుర్గం, నానక్‌రాం గూడ,ఖాజాగూడ, గౌలిదొడ్డిలోని శివాలయం, గోపన్‌పల్లి, ఎన్టీఆర్‌నగర్, గచ్చిబౌలి, జీపీఆర్ఏ క్వార్టర్స్, కొండాపూర్, కొత్తగూడ తదితర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు వెళ్లారు.

నల్లపోచమ్మ ఆలయంలో..

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్పలోని నల్లపోచమ్మ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త శివకుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ప్రభుత్వోద్యోగులకు బదిలీలు సహజం



చింతల్: ప్రభుత్వోద్యోగులకు బదిలీలు సహజమని, ఎక్కడికి వెళ్లినా విధులు సక్రమంగా నిర్వర్తించాలని కుత్బుల్లాపూర్ వాటర్ వర్క్స్ జీఎం అశోక్ అన్నారు. వాటర్‌వర్క్స్ కార్యాలయానికి కొత్తగా వచ్చిన డీజీఎంలు రవి, వికాస్ సీనియర్ ఆఫీసర్ అశోక్ కుమార్, సూరారం సెక్షన్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన ఈశ్వరయ్యకు సోమవారం ఆయన స్వాగతం పలికి సన్మానించారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ వాటర్ వర్క్స్ కార్యాలయం నుంచి బదిలీపై వెళ్లిన సీనియర్ ఆఫీసర్ విజయ రాధిక, రెవెన్యూ ఆఫీసర్ రామచందర్, పీఅండ్ఏ సత్యనారాయణ, టీఓ రాములు, సీనియర్ అసిస్టెంట్ లాలప్ప, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, లైన్‌మెన్‌కు వీడ్కోలు పలికారు. డీజీఎం రాజేశ్, సెక్షన్ల మేనేజర్లు, ఎలక్ట్రికల్ మేనేజర్, కార్యాలయ సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు.

జలమండలిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం ఆరు ఫిర్యాదులు వచ్చాయి. చింతల్ సెక్షన్ నుంచి మూడు, జీడిమెట్ల సెక్షన్ నుంచి రెండు, జీడిమెట్ల శిక్ష నుంచి మరో ఫిర్యాదు వచ్చింది. సమస్యలను త్వరతగతిన పరిష్కరించనున్నట్లు అధికారులు తెలిపారు.